# India's view on the Treaty on the Prohibition of Nuclear Weapons

January 22, 2021

## అణ్వాయుధాలపై నిషేధం ఒడంబడికపై భారత్ అభిప్రాయం

జనవరి 22, 2021

సార్వత్రిక, నిష్పాక్షిక మరియు పరిశీలనాత్మక అణు నిరాయుధీకరణకు భారత్ అత్యధిక ప్రాధాన్యతనివ్వడంతో పాటు తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

ఇక అణ్వాయుధాలపై నిషేధం ఒడంబడిక (టీపీఎన్‌డబ్ల్యూ) విషయానికొస్తే, ఈ టీపీఎన్‌డబ్ల్యూపై చర్చల్లో భారత్ పాలుపంచుకోలేదు, అలాగే ఈ ఒడంబడిలో భారత్ భాగం కాదలచుకోలేదని ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉన్నాం. ఈ ఒడంబడికకు భారత్ తన మద్దతు ఇవ్వదు, మరియు దీని ద్వారా ఎదురయ్యే ఎలాంటి బాధ్యతలకు కూడా కట్టుబడి ఉండదు. సాంప్రదాయబద్ధమైన అంతర్జాతీయ చట్టాల రూపకల్పనకు ఈ ఒప్పందం సరిపోలదని లేదా దోహదం చేయదని; లేదంటే కొత్త ప్రమాణాలు లేదా నిబంధనలను నెలకొల్పజాలదని భారత్ భావిస్తోంది.

అణ్వాయుధ రహిత ప్రపంచం అనే లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని భారత్ పునరుద్ఘాటిస్తోంది. సార్వత్రిక నిబద్ధత మరియు అందరికీ ఆమోదయోగ్యమైన, నిష్పాక్షిక బహుళపక్ష కార్యాచరణ ద్వారా క్రమానుగతంగా మాత్రమే ఈ లక్ష్యాన్ని సాకారం చేసుకోవచ్చని భారత్ విశ్వసిస్తోంది. “అణు నిరాయుధీకరణ” పేరుతో ఐక్య రాజ్యసమితి(యూఎన్) అదేవిధంగా నిరాయుధీకరణ సదస్సుకు భారత్ సమర్పించిన కార్యాచరణ పత్రంలో కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఈ అంశానికి సంబంధించి, నిరాయుధీకరణ సదస్సులో సమగ్ర అణ్వాయుధాల సమావేశంలో చర్చలను ప్రారంభించేందుకు భారత్ మద్దతు పలుకుతోంది. ఎందుకంటే పరస్పర సంప్రదింపుల ఆధారంగా ప్రపంచంలో ఏకైక బహుళపక్ష నిరాయుధీకరణ చర్చల వేదికగా ఇది నిలుస్తోంది. అణ్వాయుధాల రహిత ప్రపంచం అనే లక్ష్యం దిశగా సాగేందుకు ఐక్య రాజ్యసమితి (యూఎన్)లోని సభ్య దేశాలు అన్నింటితో కలసి పనిచేయడానికి భారత్ సంసిద్ధంగా ఉంది.

**న్యూఢిల్లీ**

**జనవరి 22, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.